జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 12 | ఫిబ్రవరి | 2024    పేజీలు: 6




## నాగారం సర్కిల్ సిఐగా రఘువీరారెడ్డి

నాగారం ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి: నాగారం సర్కిల్ నూతన సిఐగా ఈ. రఘువీరా రెడ్డి ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మల్టీ జోన్ 2 సిఐడి లో పనిచేసి బదిలీపై నాగారం వచ్చినారు. ఇక్కడ పనిచేసిన శివశంకర్ హైదరాబాద్ మల్టీ జోన్ టు హెడ్ క్వార్టర్ కి బదిలీ పై వెళ్ళినారు






# మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కుటుంబాలకు చేదోడు వాదోడుగా మహిళలు నిలవాలి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శన
- నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు 30 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన పనులకు శ్రీకారం



నల్లగొండ ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి): మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, మహిళల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తులశిక్షణ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వ్యర్థాలతో ఉత్పత్తుల తయారీలో వారి ..మిగతా 2లో

## జిల్లా సమాచారం పౌరసంబంధాల అధికారిగా ఉప్పర వెంకటేశ్వర్లు

ఏపీపీఎస్సీ ద్వారా 1989లో నియామకం ఏపీఆర్ఓ, డివిజనల్ పిఆర్ఓ, కలెక్టర్ పిఆర్వోగా చేసిన అనుభవం

2



## హాలియాలో పట్టు కోల్పోయిన బీఆర్ఎస్.!

- మున్సిపాలిటీలో పూర్తిగా తగ్గిన బలం
- 6 నుంచి ఇద్దరు సభ్యులే మిగిలే..!
- కౌన్సిలర్లను కాపాడుకోలేక పోతున్న గులాబీ పార్టీ నాయకత్వం
- పూర్వ వైభవాన్ని చాటుకున్న కాంగ్రెస్

2





# ఘనంగా బోందుగుల నర్సింహ్మారెడ్డి 8వ వర్ధంతి

రాజాపేట, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) : రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో ఆదివారం మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్, మాజీ మదర్ డైరీ చైర్మన్, మాజీ ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. బొందుగుల నరసింహారెడ్డి విగ్రహానికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువులు, జర్నలిస్టులు, ఆప్తులు పూలమాలలు వేసి నారికేలల సమర్పణ చేసి సేవలను కొనియాడారు. అజాతశత్రువుగా కొనసాగిన బొందుగుల నరసింహారెడ్డి ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు వెలకట్టలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మసిరెడ్డి సురేందర్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను ఇచ్చి వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు 30 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఇటీవలే శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. అలాగే నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని మహిళలందరికీ ప్రత్యేకించి స్వయం సహాయక మహిళలకు వివిధ వస్తువుల తయారీలో నైపుణ్య అభివృద్ధికై తనతో పాటు, ప్రభుత్వపరంగా,అలాగే దాతల సహకారంతో ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వ్యర్థాలతో టీ కప్పులు తయారుచేసే మిషన్ కు అవసరమైన 15 లక్షల రూపాయలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో వివిధ వ్యర్థాలతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణంలో ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందని, మరో 10,15 రోజుల్లో 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల పథకం తీసుకురానున్నమని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ ,ఎస్టీ విద్యార్థినిలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల కార్యక్రమాలను చురుకుగా, నిర్వహిస్తున్నామని అయితే ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ,ఇందుకుగాను ఒక్కొక్కరు గా కాకుండా గ్రూపుగా ఏదైనా సాధించవచ్చు అని





అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, బై బ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయని, గ్రూపుగా మహిళలు కార్యక్రమాలను చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో నిమ్మ, మిల్లెట్స్ లాంటి వాటిపై ఎక్కువ ఉత్పత్తులు చేపడితే వాటికి మంచి మార్కెట్ ఉందని తెలిపారు. డిఆర్డిఓ పిడి కాలిందిని మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలను వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డిఓ రవి, మెప్మా పీడీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా బెంగళూరు ఆధారిత హెడ్ హెల్డ్ హై అనే సంస్థ మహిళల జీవనోపాదులను పెంపొందింపజేసేందుకు వ్యర్థాలతో చేతి ఉత్పత్తులను తయారు చేసే శిక్షణను ఇవ్వడమే కాకుండా, బై బ్యాక్ పద్ధతిలో కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చి ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సుమారు 20 రకాల వ్యర్థాలతో తయారుచేసిన చేతి వృత్తులను ప్రదర్శనలో ఉంచారు.

# హాలియాలో పట్టు కోల్పోయిన బీఆర్ఎస్

**మున్సిపాలిటీలో పూర్తిగా తగ్గిన బలం**

**6 నుంచి ఇద్దరు సభ్యులే మిగిలే..!**

**కౌన్సిలర్లను కాపాడుకొలేక పోతున్న గులాబీ పార్టీ నాయకత్వం**

**పూర్వ వైభవాన్ని చాటుకున్న కాంగ్రెస్**

హాలియా,ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో హాలియా మున్సిపాలిటీ రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి.గత మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ హాలియా మున్సిపాలిటీని దక్కించుకున్న విషయం తెలిసిందే. 12 మంది సభ్యులు గల మున్సిపాలిటీలో గత ఎన్నికల్లో 5 వార్డులలో బీఆర్ఎస్ గెలిచింది.5వ వార్డు సభ్యుడు ఇండిపెండెంట్ గెలిచి అధికార బీఆర్ఎస్ పార్టీలోకి పోవడంతో ఆ పార్టీ బలం 6కు చేరి ఎక్స్అఫిషియో సభ్యుడి ఓటుతో చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంది.చైర్మన్ అందుబాటులో లేకపోవడం వలన నాలుగు నెలలుగా మున్సిపాలిటీలో పాలకవర్గ సమావేశాలు నిర్వహించకపోవడం వలన మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన రహదారుల వెంట డ్రైనేజీలో నీరు




నిలిచి ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు వ్యాధులకు గురవుతూ ఇబ్బందుల విషయంపై మున్సిపల్ అధికారులు, పాలకవర్గానికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురి ఆరోపణలు వినిపిస్తున్నాయి.కౌన్సిల్ సమావేశం నిర్వహించినట్లయితే పలు అంశాలు చర్చించి పరిష్కార దిశగా చేపట్ట వచ్చు అనుకుంటే పాలకవర్గ సమావేశం నిర్వహించకపోవడంతో ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం వలన విసుగు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం జిల్లా కలెక్టర్ కు చైర్మన్ పై అవిశ్వాస నోటీసు ఇచ్చారు.

**ఇద్దరు సభ్యులు కాంగ్రెస్ లో చేరడంతో...**

కౌన్సిల్ లో అతిపెద్ద పార్టీగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి తలకిందులైంది.6గురు సభ్యులు ఉన్న కౌన్సిల్ లో తాజా పరిస్థితి చూసుకుంటే బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా పట్టు కోల్పోయింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా,మరో కౌన్సిలర్ వారం రోజుల క్రితం హస్తం గూటికి చేరడం ఇంకోకరు పరోక్షంగా మద్దతు తెలుపుతుండడంతో కారు పార్టీ ఏమిచేయలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది.ఎన్నికలకు ముందే వలసలను పసిగట్టి అడ్డుకట్ట వేసే ప్రయత్నంలో గులాబీ నాయకత్వం వైఫల్యం చెందిందనే విమర్శలు సొంత పార్టీ నాయకులు నుంచే వినిపిస్తున్నాయి.పార్టీ ఓడిపోయిన తర్వాత కూడా అధిష్టానం వలసలకు అడ్డుకట్ట చేసే ప్రయత్నం చేయట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.గులాబీ నాయకత్వానికి నాలుగేళ్లలోనే అదే పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఝలక్ ఇచ్చారు.మొదటిసారి చైర్మన్ గిరి కైవసం చేసుకున్న గులాబీ పార్టీ ఐదేళ్ల పదవి కాలం పూర్తికాకుండానే అవిశ్వాస తీర్మానంతో గద్దె దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు.కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల బల బలాలు ఒక్కసారిగా తలక్రిందులై కాంగ్రెస్ బలం కౌన్సిల్ లో 08 కి చేరింది.ఎక్స్ అఫీషియో ఎమ్మెల్యే ఓటు కలిపితే 09 కానుంది.మిగిలిన కౌన్సిలర్లు బీఆర్ఎస్ లో ఉంటారా కండువా కప్పేసి కుంటారా స్పష్టత రావాల్సి ఉంది.

# ఉపాధ్యాయులు గొప్ప మానవతా వాదులు



మోతె ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి ): ఉపాధ్యాయులు గొప్ప మానవతా వాదులు అని రిటైర్ ఉపాధ్యాయులు కుక్కడపు రంగయ్య దశరథ రామిరెడ్డి లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు లోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 19 83 - 84 పదవ తరగతి బ్యాచ్కు చెందిన విద్యార్థుల విద్యార్థులు 40 సంవత్సరాల క్రితం చదువుకున్న వారందరూ కలిసి చదువు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు.అనంతరం కార్యక్రమాలు ఉద్దేశించి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రిటైర్ ఉపాధ్యాయులు కుక్కడపు రంగయ్య దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని ఉపాధ్యాయులు తమను తాము కరిగిపోతూ వెలుగును పంచి ఉన్నతమైన లక్ష్యయాలను చేరుకునే దిశగా విద్యార్థులను తరగతి గదిలోలలోని భవిష్యత్తుకు పునాదులు వేసిన మహెూన్నతుడు ఉపాధ్యాయుడిని తెలిపారు పిల్లల ను విద్యా బుద్ధులు నేర్పి లక్ష్యాలకు చేరుకునే విధంగా తీర్చిదిద్దే గొప్ప మానవతావాదులని కొనియాడారు గురువులు చెప్పిన విద్యను సక్రమంగా వినియోగించుకున్న వారు ఉన్నతమైన లక్ష్యాలను చేరుకొని ఉద్యోగులుగా వ్యాపారవేత్తలుగా వ్యవసాయదారులుగా తమ తమ లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వారిని చూస్తుంటే మా జీవితం ధన్యమైందని సంతోష పడ్డారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు అధ్యక్షతన వహించిన సరసాని భీష్మ రెడ్డి కట్ల వెంకటరెడ్డి ఉమేష్ రెడ్డి నాయకత్వం వహించగా రిటైర్ యం ఈ ఓ పాటి ప్రభాకర్ రెడ్డి బి ఎల్ ఎన్ చారి నర్సిరెడ్డి అనంతలక్ష్మి శ్రీదేవి అనిత వెంకమ్మ చంద్రకళ దామోదర్ రెడ్డి శీనయ్య కనకయ్య ఎస్ వెంకన్న శ్రీనివాస్ రావు రామయ్య సత్తిరెడ్డి మల్లయ్య మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



నాంపల్లి, ఫిబ్రవరి, 11(ప్రజా జ్యోతి):మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత ,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కుల, మత, పార్టీలకు అతీతంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండాల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ గిరి వెంకటేశ్వర్లు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కబడ్డీ సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపిక పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న యాదయ్య.

క్రీడాకారులతో పూల నాగయ్య.

ఆలేరు, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 33వ బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు కేసరి యూత్ క్లబ్ అధ్యక్షుడు రేగు బాల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఆధ్వర్యంలో 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో 285 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారిని మోత్కూరు యాదయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గంధ మల్ల కుమార్, సహాయ కార్యదర్శి చిందం విజయకుమార్, చంద్రకుమార్, జిత్తు నరేష్, యాట సందీప్, ప్రదీప్, ఆంజనేయులు, అనిల్, నాగపూర్ణిమ, అనూష, దళపతి, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

## మహమ్మదాపురం, గానుగువల్లి గ్రామాలలో పట్టుబడ్డ మద్యం

నాంపల్లి, ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి): విశ్వాసనీయ సమాచారం మేరకు నాంపల్లి మండలంలోని గానుగుపల్లి గ్రామంలో ఒక బెల్ట్ షాప్ ,మహమ్మదాపురం గ్రామంలో రెండు బెల్ట్ షాపులలో ఆదివారం పోలీసులు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి ఒక సంవత్సరము బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్సై బి లచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



అనంతగిరి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం కోదాడ డివిజన్ నూతన కమిటీకి ఆదివారం ఎన్నిక జరిగినట్లు జిల్లా అధ్యక్షుడు చిన్న వెంకటేశ్వరరావు,ప్రధాని కార్యదర్శి పుల్లయ్య,కోశాధికారి సునీల్ తెలిపారు.జిల్లా సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ డివిజన్ నూతన కమిటీ లో డివిజన్ అధ్యక్షుడిగా ఎస్.కె జానీ మియా,ప్రధాన కార్యదర్శిగా రాపర్తి అరుణ,కోశాధికారిగా పావనీ,ఉపాధ్యక్షుడిగా ఎస్.కె బందగి,జాయింట్ సెక్రటరీగా రంభాయమ్మ, నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రోశయ్య,పబ్లిక్ సెక్రెటరీగా ఎస్.కె అన్వర్,కార్యాలయ సెక్రెటరీగా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు జానీమీయ ప్రధాన కార్యదర్శి అరుణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన జిల్లా సంఘం వారికి తోటి ఉద్యోగస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం సభ్యులతో మమేకమై సమిష్టిగా సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు చేసి అభివృద్ధి చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



అనంతగిరి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): అన్ని రంగాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి ప్రజలకు మేలు జరిగేలా బడ్జెట్ కేటాయింపులు చేపట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు రూ 53. 196 కోట్లు బడ్జెట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం వ్యవసాయానికి భారీగా నిధులు కేటాయించడం అన్నదాతలకు ఇతర వర్గాలకు ఊరాటానిస్తుందని చెప్పారు.

# జిల్లా సమాచారం


## పౌరసంబంధాల అధికారిగా ఉప్పర వెంకటేశ్వర్లు

**ఏపీపీఎస్సీ ద్వారా 1989లో నియామకం**
**ఏపీఆర్‌ఓ, డివిజనల్ పిఆర్‌ఓ, కలెక్టర్ పిఆర్వో గా చేసిన అనుభవం**




నల్లగొండ పిబ్రవరి 11(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా ఉప్పర వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం నల్లగొండ జిల్లా పౌరసంబంధాల అధికారిగా పనిచేసిన పి. శ్రీనివాసును మహబూబ్ నగర్ జిల్లాకు అక్కడ ఏడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లను నల్గొండకు ఆ శాఖ కమిషనర్ బదిలీ చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు 1989 గ్రూప్ 2 బ్యాచ్ కు చెందిన అధికారి. 1992వ సంవత్సరంలో సమాచార పౌర సంబంధాల శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా హైదరాబాదులో తొలి నియామకం. ఆ తర్వాత సీనియర్ అసిస్టెంట్ గా కూడా హైదరాబాదులోనే పనిచేశారు. ఆ తర్వాత మహబూబ్నగర్ లో ఏపీఆర్ఓగా, డివిజనల్ పిఆర్వో గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత అదే జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన జగదీష్ వద్ద పర్సనల్ పిఆర్ఓ గా పనిచేసిన అనుభవం ఉంది. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఏడి వెంకటేశ్వర్లు నవ తెలంగాణతో మాట్లాడుతూ ప్రజలకు....... ప్రభుత్వానికి అనుసంధానకర్తగా ఉంటూ విధులను సక్రమంగా.. సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. కాగా బాధ్యతలు తీసుకునే ముందు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ని ఎడి మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా నూతన అధికారిని కలిసి పరిచయం చేసుకున్నారు.

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం లోని శబరి గార్డెన్ లో జరిగిన ప్రముఖ వ్యాపారవేత్త వడ్డే గోని నరసింహ గౌడ్- నాగమణి దంపతుల కూతురు కళ్యాణ మహోత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వేముల సత్తయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య. ఐతరాజు యాదయ్య, సిలువేరు గిరి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మఠంపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయులు




మఠంపల్లి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల నూతన ఎస్సైగా రామాంజనేయులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.కోదాడ టౌన్ ఎస్సైగా పనిచేస్తూ బదిలీ పై మండలానికి వచ్చారు.మఠంపల్లి లో పనిచేసిన ఎస్సై సిహెచ్ బాలకృష్ణ సూర్యాపేట వన్ టౌన్ కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన తదనంతరం ఎస్సై రామాంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతలు విఘాతం కలగకుండా పరిరక్షిస్తూ స్టేషన్ కు సమస్యల పై వచ్చే వారికి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజాజ్యోతి):మండలంలోని ప్రభుత్వం మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పొట్టి బలుపు చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. క్రమశిక్షణతో పాటు చదువులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మానవత్వ విలువలను పెంపొందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో



నాయకులు అన్నేపాక అనిల్, సందీప్, నాగరాణి,అంజలి, మల్లీశ్వరి తదితరులు ఉన్నారు.



## ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం చేసుకోవాలి

**బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు..**

నడిగూడెం ,ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం లోని కేశవపురం గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు లు అర్హులైన వారికి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అప్లికేషన్ చేపించి వారికి గ్యాస్ లు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా మేకల నాగరాజు మాట్లాడుతూ గతంలో ఆడవారు వంట చేసేటప్పుడు పొగకు గురవుతూ ఎన్నో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడేవారని వారు ఇబ్బందికి గురి కావద్దని వారికోసం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఈ పథకం ప్రవేశపెట్టి ఎంతోమంది ఆడవారికి కోటి గ్యాస్ కనెక్షన్లు ఫ్రీగా ఇప్పించి వారికి భరోసా ఇచ్చాడని తెలిపారు .దీనికి అప్లై చేసుకోవడానికి మహిళకు గతంలో గ్యాస్ కనెక్షన్ ఉండొద్దని ఆధార్ కార్డు జిరాక్స్ ,రేషన్ కార్డు జిరాక్స్ ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ,రెండు పాస్ ఫోటోలు , మరియు సెల్ నెంబర్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్ లు దగ్గర్లో ఉన్న గ్యాస్ ఏజెన్సీలో ఇవ్వగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ పొందినవారు మేకల లక్ష్మి ,ఇటుకల పద్మ, బోలగాని శ్రీలత, చెరుకు సునిత, కొండలమ్మ, నాగమల్ల కోటమ్మ ,మంద సౌజన్య, కాటూరి లలిత, పాలడుగు చిట్టెమ్మ మరియు చెరుకు సురేష్ పాల్గొన్నారు...

## యువత స్వయంకృషితో ఎదగాలి

హాలియా,ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి) : యువత స్వయంకృషితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన రిషిక డ్రైవాష్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత తమకు నైపుణ్యం కలిగిన మార్గాన్ని ఎంచుకొని స్వయంకృషితో ఎదగాలని ఆకాంక్షించారు.పట్టణ ప్రజలకు డ్రైవాష్ సెంటర్ ఉపయోగ పడుతూ వ్యాపార అభివృద్ధిని పెంచుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, నిర్వాహకులు ఖమ్మం పాటి సైదులు,సాయి కుమార్, మధు, శంకర్, కోటి, మహేష్,వినోద్, సైదులు,రాజయ్య,మల్లేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని పీవీకి భారతరత్న అవార్డు దక్కడం హర్షణీయం

**బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్**

నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజాజ్యోతి):నరేంద్రమోడీ ప్రభుత్వం హయాంలో 2023-24 సంవత్సరంలో దేశంలో ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించడం హర్షణీయమని భారతీయ జనతా యువమోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న అవార్డు 1954 నుంచి ప్రారంభించారని ,దేశ చరిత్రలో ఈ సంవత్సరం ఐదుగురికి భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు.సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఎల్ కే అద్వానీ, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర్ ఠాకూర్, ఎమ్ ఎస్ స్వామినాథన్,చౌదరి చరణ్ సింగ్,తెలుగు బిడ్డ దేశ ప్రజల కొరకు ఎనలేని సేవలు అందించిన మహనీయుడు పీవీ నరసింహారావుకి అవార్డు ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి చేతుల మీదుగా భారతరత్న అవార్డులు అందజేయడం సంతోషకరమన్నారు.



# పేదల పెన్నిధి కామ్రేడ్ ధనియాకుల గురవయ్య

**వర్ధంతిని ఉద్దేశించి మాట్లాడిన నెమ్మాది**



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి): నిరుపేద కుటుంబాలలో ఇప్పటికీ కామ్రేడ్ ధనియాకుల గురవయ్య చిరస్మరణీయంగా నిలుచున్నాడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 25వ వర్ధంతిని పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం ఆయన స్వగ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ గురవయ్య పాలేరుగా ఉంటూ రాత్రి సమయంలో వయోజన విద్యలో కొద్దిగొప్ప చదువుకొని పాలేర్లు నిరుపేద సమస్యలపై నిరంతరం పాలకులతో భూస్వాములతో పోరాడుతూ ప్రజాకర్షణ పొందాడన్నారు. గురవయ్య క్రమశిక్షణను చూసిన సిపిఎం హై కమాండ్ ఆయనను పార్టీలో చేర్చుకున్నారన్నారు. గురవయ్య గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి సూర్యాపేట తుంగతుర్తి ఉమ్మడి డివిజన్ ల సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడన్నారు. దీంతో ఆయన సిపిఎం ను బలోపేతం చేసి ఈ రెండు డివిజన్లలో సిపిఎం పార్టీ ఎంపీపీలు.జెడ్పిటిసిలు.సర్పంచ్ లను అధిక స్థానాలు గెలిపించుకోవడంజరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థిపై బ్యాంకు డైరెక్టర్ గా ఆయన గెలుపొందడమే కాక. ఆయన భార్య లక్ష్మమ్మను ఉమ్మడి నాగులపాటి అన్నారం గ్రామ సర్పంచ్ గా గెలిపించుకున్న ఘనత ఆయనకు ఉందన్నారు. దీంతోపాటు సింగల్ విండో చైర్మన్లు విద్య కమిటీ చైర్మన్ లు అధికశాతం గెలిపించుకుని సిపిఎం రాష్ట్ర కమిటీచే ప్రశంసలు అందుకున్న ఘనత ఆయనకు ఉందన్నారు. ఇదంతా చూసిన ఆనాటి కాంగ్రెస్ ప్రత్యర్థులు ఆయనతో మనుగడ సాధించలేమని కుట్రపన్ని 1999 ఫిబ్రవరి 11వ తేదీన సూర్యాపేటలో ఒంటరిగా వెళ్తున్న గురవయ్యను మాటు కాసి వేట కొడవళ్ళు. కత్తులు గొడ్డళ్లతో నరికి చంపినారు. ఆయన చనిపోయినప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచి ఉన్నాడన్నారు. వర్ధంతిలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు. ప్రజలు గురువయ్య చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రణప%శీ%గి కృష్ణ. సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ సిపిఎం గ్రామ కార్యదర్శి అయితబోయిన సత్యనారాయణగౌడ్. సిపిఎం సీనియర్ నాయకులు ముదిగొండ వీరస్వామి.శౌర్యాల జానయ్య చారి. గ్రామ మాజీ సర్పంచు మీసాల లచ్చయ్య మాజీ లిఫ్ట్ చైర్మన్ ధనియాకుల సత్యనారాయణ.కార్మికుల సంఘం నాయకులు. నకరికంటి వెంకటేశ్వర్లు సతీష్. రమేష్. రాంబాబు. బిక్షం. రవి యాదవ్ ఆరవస్వామి. కార్తీక్. తండు సురేష్.పెద్ద ఈదయ్య . విద్యార్థి సంఘాల నాయకులు ధనియాకుల అభిలాష్ చెరువుపల్లి ఉప్పయ్య. జిపి వర్కర్లు నకరికంటి నరసయ్య. నాగరాజు.సత్యం వీరస్వామి.పాల్గొన్నారు.

# హాలియా ఎస్సైగా సతీష్ రెడ్డి



హాలియా,ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి) : హాలియా నూతన ఎస్సైగా దేవిరెడ్డి సతీష్ రెడ్డి ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన ఎస్సై శోభన్ బాబు దేవరకొండకు బదిలీ పై వెళ్లారు. నల్లగొండ విఆర్ లో ఉన్న సతీష్ రెడ్డి హాలియా పోలీస్ స్టేషన్ లో భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.మండల పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# రాజపేట మండలంలో మూడు చోట్ల కొనసాగనున్న సమ్మక్క సారలమ్మ జాతరలు

రాజాపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) : రాజపేట మండలంలో ఈనెల 21వ, తేదీ నుండి నాలుగు రోజుల పాటు సమ్మక్క సారలమ్మ జాతరలు మూడు చోట్ల జరగనుండగా చిన్న మేడారంలో మాత్రం డబ్బులు చెల్లిస్తేనే దర్శనాలు ఉంటాయి. మిగతా యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరకు సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని నిర్వాహకులు తెలిపారు. చిన్న మేడారం అమ్మవార్ల దర్శనం కోసం టికెట్ల ధరలు కేటాయించి అందుకోసం నిర్వాహకులు టెండర్లను కూడా పిలిచారు. సంబంధిత అన్ని శాఖల అధికారుల సహకారంతో ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తూ చిన్న మేడారం కు వచ్చే అక్రమ సక్రమ సంపాదన నిర్వాహకులు తీసుకుంటున్నాను. ఈ విషయంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా అసలు విషయాన్ని దాటవేస్తున్నారు. చల్లూరు ,లక్ష్మక్కపల్లి గ్రామాల వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వ అధికారులు సహకరించకపోయినా ఎలాంటి నిధులు కేటాయించకపోయినప్పటికీ దాతల సహకారం సొంత ఖర్చులతో భక్తులకై ఎలాంటి ఆర్థిక భారం మోపకుండా నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. జాతర వద్ద ఇలాంటి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నా డబ్బులు వసూలు చేయమని చల్లూరు, లక్ష్మక్కపల్లి నిర్వాహకులు చెప్పారు. ఉచితంగా మంచినీటి సరఫరాను ఏర్పాటు చేస్తూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులకు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గరిడేపల్లి ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ లో గల సాయి నాథ్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది.దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరి 17 ఏళ్ల నాటి గత స్మృతులను నెమరు వేసుకున్నారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, యోగక్షేమలు, కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం ఆనాడు విద్య బుద్ధులు నేర్పించిన గణితం ఉపాధ్యాయులు నర్సయ్య, పరశురామ్,తెలుగు మాస్టరు బాలు నాయక్, సైన్స్ భోధించిన సత్యనారాయణ సర్, ఇంగ్లీష్ బోధించిన ఉపేందర్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వినోద్ బాబు, రాము,మధు,సైదా,వినోద్ కుమార్,సునీత,శారద, సావిత్రి,శాంతి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని వైష్ణవి మృతి పై సమగ్ర విచారణ జరపి,కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**కొండగడుపుల ఎల్లయ్య ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ జిల్లా నాయకులు**



తుంగతుర్తి ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): భువనగిరి ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యపై ప్రభుత్వం విచారణకు ఆదేశించి, రోజులు గడవక ముందే సూర్యాపేట జిల్లా ఇమాంపేట సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల కళాశాలలో మరొక ఇంటర్ విద్యార్థి దగ్గుపాటి వైష్ణవి మృతి చెందటం బాధాకరం అని ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో కొనసాగుతున్న విద్యార్థినిల మరణాలపై తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న గురుకులాల్లో ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువైందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. భువనగిరి, సూర్యాపేట జిల్లాలలో వరుస ఘటనలు జరుగుతున్న, ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎన్నో ఆశలతో విద్యాలయాలకు అడుగుపెడుతున్న విద్యార్థులు విగత జీవులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి ని హత్య చేసినట్టుగా కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారనీ అట్టి ఆరోపణలపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలనీ అదేవిధంగా ఆ విద్యార్థిని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజాజ్యోతి):మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ వివోఏ సంఘం మండల అధ్యక్షురాలు ఎస్కే సైదా బేగం భర్త అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి పానగంటి వెంకన్న, ఎస్.కె చాంద్ పాషా మృతిని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో వారితో పాటు నాంపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



